

ఉప్పల్, హెచ్‌బీకాలనీ చైతన్యనగర్‌లో డబుల్ బెడ్‌రూం ఇండ్ల పట్టాలను లబ్ధిదారులకు అందజేస్తున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి



ఇండ్ల పట్టాల పంపిణీలో మాట్లాడుతున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి

# సీఎం కేసీఆర్ అంటేనే నమ్మకం, విశ్వాసం

- **ఉప్పల్, చైతన్యనగర్‌లో డబుల్‌బెడ్‌రూం ఇండ్ల పంపిణీ**
- **హాజరైన మంత్రి సబితాఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి బండారి**

ఉప్పల్/చర్లపల్లి, అక్టోబర్ 5 : ఆత్మగౌరవంతో జీవించేలా పేద, మధ్యతరగతి ప్రజల కలను సాకారం చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని విద్యాశాఖామంత్రి సబితాఇంద్రారెడ్డి అన్నారు. సొంత ఇల్లు ఒక కల, వాటిని తీర్చిన సీఎం కేసీఆర్ చల్లగుండాలని ప్రజల్లో ఉందన్నారు. పార్టీకి, కుల, మతాలకు సంబంధం లేకుండా పారదర్శకంగా డబుల్‌బెడ్ రూం ఇండ్లు కేటాయించి, ఇచ్చారని చెప్పారు. ఉప్పల్ నియోజకవర్గం, హెచ్‌బీకాలనీ చైతన్యనగర్‌లో గురువారం డబుల్‌బెడ్ రూం ఇండ్ల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి సబితాఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, ఉప్పల్ బీఆర్‌ఎస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు హాజరైనారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజల కోసం నిత్యం శ్రమించే సీఎం కేసీఆర్‌పై ప్రజలకు నమ్మకం, విశ్వాసం ఉందన్నారు. దరఖాస్తులు చేసి ఇన్నిరోజులు రశీదులు జాగ్రత్తగా పెట్టుకున్నారంటే తప్పక సీఎం కేసీఆర్ ఇండ్లు నిర్మించి ఇస్తారనే నమ్మకం, విశ్వాసం ప్రజలకు ఉండటం అభినందనీయమన్నారు. పేద ప్రజలు నివసించే డబుల్‌బెడ్ రూం ఇండ్లలో కూడా సచివాలయం, ప్రగతిభవన్‌లో ఉన్నటువంటి లిఫ్ట్‌లు ఉండేలా చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో డబుల్‌బెడ్ రూం ఇండ్ల పథకం లేదన్నారు. ఆలోచించండి.. మార్పును, అభివృద్ధిని గమనించాలన్నారు. ఆడబిడ్డ ఆత్మగౌరవం కోసం ఎన్ని నిధులైనా ఖర్చుచేస్తామని చెప్పిన ఏకైక సీఎం కేసీఆర్ ఒక్కరే అని అన్నారు. ప్రతిపక్షాలు గుండెమీద చెయివేసుకొని ఆలోచించాలని సూచించారు. డబుల్‌బెడ్ రూం ఇండ్ల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. ఇండ్లు రాని వారికి, సొంతస్థలం కలిగినవారికి గృహలక్ష్మి పథకం అందజేస్తామన్నారు. విద్య, వైద్యం కోసం తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. మరోసారి బీఆర్‌ఎస్‌పార్టీ ప్రభుత్వాన్ని ఆదరించి, సీఎం కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రి చేయాలన్నారు. ఉప్పల్ బీఆర్‌ఎస్‌పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతుగా నిలిచి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.

### విడతలవారీగా పంపిణీ : ఎమ్మెల్యే




ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో విడతలవారీగా డబుల్ బెడ్ రూంలను పంపిణీ చేస్తున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు అందజేస్తామని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. ఎలాంటి అవకతవకలకు అస్కారం లేకుండా పారదర్శకంగా అర్హులను ఎంపిక చేసి .. డబుల్ బెడ్ రూం ఇండ్లను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. నాలుగవ విడతలో నియోజకవర్గంలో 1,717 ఇండ్లను అందజేశామని, ఇప్పటి వరకు నియోజకవర్గ పరిధిలో 2,845ఇండ్లను పంపిణీ చేశామన్నారు. అదేవిధంగా గృహలక్ష్మి పథకం ద్వార పేదవారికి ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేస్తుందని, రానివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, డబుల్ బెడ్‌రూం పథకం నిరంతర ప్రక్రియన్నారు.

### హర్షణీయం : బండారి

ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో జూనియర్ కాలేజీ ఏర్పాటుకు చర్యలు తీసుకునేందుకు మంత్రి సబిత ఇంద్రారెడ్డి సానుకూలంగా స్పందించడం హర్షణీయమని ఉప్పల్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే నియోజకవర్గ పరిధిలో వంద పడకల వైద్యశాల ఏర్పాటుకు సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్‌రావులు కృషి చేశారని, త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్ స్థానికంగా గురుకుల పాఠశాల ఏర్పాటు, ప్రభుత్వస్కూల్ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జెర్రిపోతుల ప్రభుదాస్, బొంతు శ్రీదేవి, పన్నాల దేవేందర్‌రెడ్డి, మాజీ కార్పొ రేటర్లు గుండారపు శ్రీనివాస్‌రెడ్డి, సింగిరెడ్డి ధన్‌పాల్‌రెడ్డి, పజ్జూరి పావనీరెడ్డి, కొత్త రామారావు, గొల్లూరి అంజయ్య, అధికారులు డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసు, తాసీల్దార్ వెంకటనర్సింహారెడ్డి, హౌజింగ్ కార్పొరేషన్ డీఈ గంగాధర్, ఏఈ వెంకటేశ్వర్లు, నేతలు జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, గరిక సుధాకర్, నాగిళ్ల బాల్‌రెడ్డి, కాటెపల్లి రవీందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటాం..



పేద ప్రజల కలలను సాకారం చేస్తున్న సీఎం కేసీఆర్‌కు జీవితాంతం రుణపడి ఉంటాం. పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పేదల అవసరాలు, సౌకర్యాలను తీర్చే విధంగా సీఎం కేసీఆర్ పాలన చేయడం హర్షణీయం. గత 30 సంవత్సరాలుగా ఇండ్లు లేక ఇబ్బందులు ఎదుర్కొం టున్న మాకు డబుల్ బెడ్ రూం పథకంలో ఇండ్లు మం జూరు చేయడం మరిచిపోలేనిది.

*– మురళీకృష్ణ, హెచ్‌బీకాలనీ, ప్రైవేట్ ఉద్యోగి*

### అభినందనీయం..



పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ప్రభుత్వం పాలన చేయడం అభినందనీయం. గడిచిన ఆరువై ఎండ్లుగా ఏ ప్రభుత్వం ప్రవేశపెట్టని పథకాలను సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి పేద ప్రజలకు న్యాయం చేస్తున్నారు. ఏండ్ల తరబడి ఉండేందుకు గూడు లేక ఇబ్బందులు ఎదుర్కొన్నాం. తమకు సీఎం కేసీఆర్ డబుల్ బెడ్ రూం కేటాయించడం అభినందనీయం. మా కుటుంబం ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటుంది.

*– లీనా, గృహిణి కందిగూడ*

### ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నాం..



ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలతో ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నాం. డబుల్ బెడ్ రూం, కళ్యాణలక్ష్మి, దళిత బంధు, రైతు బంధు వంటి పథకాలతో పాటు మృతి చెందే వరకు లబ్ధిపొందే విధంగా పథకాలను సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టారు. లబ్ధిపొందిన ప్రతి ఒక్కరూ ఆయనకు రుణపడి ఉండాలి .

*– లక్ష్మి, గృహిణి, జమ్మిగడ్డ*

## పేద ప్రజల సంక్షేమం కోసం కృషి : బండారి

చర్లపల్లి, అక్టోబర్ 5 : పేద ప్రజల సంక్షేమం కోసం బీఆర్‌ఎస్ పార్టీ, బీఎల్‌ఆర్ ట్రస్ట్ అధ్వర్యంలో కృషి చేస్తున్నామని ఉప్పల్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఏఎస్‌రావునగర్ డివిజన్‌కు చెందిన దివ్య అనారోగ్యంతో చికిత్స పొందుతున్న విషయా న్ని తెలుసుకొని డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కాసం మహిపాల్‌రెడ్డి బండారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకురావడంతో ఆయన పది వేల ఆర్థిక సహాయంను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని, ముఖ్యంగా పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు మురళీపంతులు, ఎలిమినేటి మహిపాల్ రెడ్డి, భార్గవ రామారావు, వెంకట్‌రావు, సిద్ధులు నాయక్, రుక్మిణి, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు..కృతజ్ఞతలు

రామంతాపూర్, అక్టోబర్ 5 : రామంతాపూర్ డివిజన్‌లో అభివృద్ధి పనుల మంజూరుకు సహకరించిన నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోజ్, జోనల్ కమిషనర్ పంకజకు, నియోజక వర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డికి మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్‌రావు కృతజ్ఞతలు తెలిపారు. గురువారం రామంతాపూర్‌లో ఆయన మాట్లాడుతూ.. ఇటీవలే అభివృద్ధి పనుల మంజూరు కోసం జోన్ కమిషనర్‌కు వినతి వినతిపత్రం ఇవ్వగా.. వెంటనే మంజూరు చేశారన్నారు. వివేక్‌నగర్ మెయిన్ రోడ్డునుండి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వరకు సీసీ రోడ్డుకు రూ.40 లక్షలు , ఈస్ట్ శ్రీనివాస్‌పురంలో సీసీ రోడ్డుకు రూ.51లక్షలు, భరత్‌నగర్‌లో మనస్వీ మెడికల్ హాల్ నుండి జీడీ బేకరి వరకు వీడీసీసీకి రూ.71 లక్షలు , తదితర ప్రాంతాల్లో సీసీ రోడ్లకు నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. పదవిలో ఉన్నా లేకున్నా ప్రజసేవాలో ఉంటానన్నారు.



సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్‌ఎస్‌శ్రేణులు

## ఉప్పల్‌లో వంద పడకల ఆసుపత్రి.. అభినందనీయం

రామంతాపూర్, అక్టోబర్ 5 : ఉప్పల్‌లో వంద పడకల వైద్యశాలను మంజూరు చేసినందుకుగాను గురువారం రామంతాపూర్ అరవిందనగర్‌లో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు తిప్పని సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ఉప్పల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డిల చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సంపత్‌కుమార్ మాట్లాడుతూ.. పేద ప్రజలు ఎక్కువగా ఉంటున్న ఉప్పల్‌కు వంద పడకల ఆసుపత్రి మంజూరు చేయడం అభినందనీయమన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఇక్కడి ప్రజలు పెద్ద ఆసుపత్రి కోసం ఇబ్బందులు పడుతున్నారన్నారు. బండారు లక్ష్మారెడ్డి చొరవతో వంద పడకల వైద్యశాల రావడం పట్ల ఇక్కడ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు ముస్తాక్, బాలకుమార్, సైదులు మేస్త్రి, వెంకటేశ్చారి, మల్లేశం, ఎల్‌ఐసీ శ్రీనివాస్, సుభాష్, సంతోష్, కాళి, శేఖర్ యాదవ్, లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ పాదయాత్ర.. సమస్యల పరిశీలన

ఉప్పల్, అక్టోబర్ 5 : నాచారం డివిజన్ సమగ్రాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని స్థానిక కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ అన్నారు. నాచారం డివిజన్ హనుమాన్‌నగర్ సామాజిక భవనం నిర్మాణ పనులు సత్వరం ప్రారంభించి, పూర్తి చేయాలని సూచించారు. ఈ మేరకు కాలనీల్లో పర్యటించి, పాదయాత్ర చేపట్టారు. కాలనీవాసుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాలనీల్లో సమస్యలు గుర్తించి, వాటికి తక్షణ పరిష్కార చర్యలు చేపడుతామన్నారు. కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. డ్రైనేజీ, నీటి లోప్రెషర్ సమస్యలపై అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏఈ లింగారావు, నేతలు సాయిజెన్ శేఖర్, కట్ట బుచ్చన్న, బాలమణి, కామేశ్వరి, సుజాత, లక్ష్మి, శంకర్, అంజమ్మ, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## డాన్ బాస్కో విద్యార్థులకు దుస్తుల పంపిణీ

రామంతాపూర్, అక్టోబర్ 5 : పేద విద్యార్థులకు తాము ఎప్పుడు అండగా ఉంటామని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షుడు రజక గోపి అన్నారు. గురువారం రామంతాపూర్ ప్రగతినగర్‌లో ఉన్న డాన్ బాస్కో పాఠశాలలో పేద విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. డాన్ బాస్కోలో ఉంటున్న విద్యార్థులు చదువులో, చేతివృత్తుల్లో ఎంతో ప్రావీణ్యత సాధిస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ సమాజానికి ఎంతో సేవ చేయాలన్నా దృష్టితో తాము సహాయం అందించామన్నారు. ఈకార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో మిలాద్ ఉన్ నబీ

ఉప్పల్, అక్టోబర్ 5 : మిలాద్ ఉన్ నబీని పురస్కరించుకొని ఉప్పల్ ఏక్‌మినార్ మసీద్‌లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గ బీఆర్‌ఎస్‌పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీలతో బండారి చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మైనార్టీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. నా గెలుపులో మీరు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంజయ్య, బన్నాల ప్రవీణ్, మహేందర్ పాల్గొన్నారు.

**IN THE COURT OF CHIEF JUDGE ::**
**CITY CIVIL COURT AT HYDERABAD**
**I.A.No. 3995 of 2023**
**in**
**A.S. SR. No. 8982 of 2023**
**In**
**O.S.No. 109 OF 2017**

Betwewen:
Mohammed Zaheeruddin, S/o. Mohammed Sirajuddin, Age: 71 years, Occ: Retd. Govt. Employee, R/o. 13-6-437/1/K, Khaderbagh, Mehdipatnam, Hyderabad.
...Appellant/Plaintiff
And
B. Ramn Mohan, S/o. Veeramallu, Age: 47 years, Business, R/o. Plot No. 12, Balaji Hills, Boduppal, Uppal, Hyderabad.
...Respondent/Defendant

Whereas aggrieved by the judgement and decree in O.S.No. 109 of 2017 passed by the Vth Senior Civil Judge, City Civil Court, Hyderabad, the Appellant/Plaintiff had preferred the appeal in A.S.SR.No. 8982/2023, despite of summons and personal notices to your correct addresses Respondent/Defendant the same was returned unserved, as such the Hon'ble Court had directed to take Newspaper publication for appearance. Therefore the Respondent / Defendant herein above mentioned hereby called upon to make his appearance in the above mentioned A.S.SR. No. 8982/2023 in O.S.No. 109/2017 on the file of Chief Judge, City Civil Court, Hyderabad filed by Appellant/Plaintitf against you either in person or through you counsel on or before 30th October, 2023, lest the appeal will be proceeded ex parte.

Sd/- **SYED NAIMULLAH,**
**SKM. SHAREEF**
Advocates
#103, Elite Heights, Asif Avenue,
Somajiguda, Hyderabad.